# 03-12-2018 నుండి జరుగు బిఎస్ఎన్ఎల్ ఉద్యోగుల, అధికారుల నిరవధిక సమ్మెను బలపరచండి

## డిమాండ్స్:

**1.1.2017 నుండి వేతన సవరణ**
**1.1.2017 నుండి పెన్షన్ సవరణ**
**పే స్కేలు మ్యాగ్జిమమ్ పై కాకుండా బేసిక్ పే పై లెక్కించి పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బిఎస్ఎన్ఎల్ ను అనుమతించాలి.**
**బిఎస్ఎన్ఎల్ కు 4జి స్పెక్ట్రమ్ కేటాయించాలి.**
**బిఎస్ఎన్ఎల్ రిక్రూటీస్ కు 2వ పిఆర్సి ప్రకారం సూపర్ యాన్యువేషన్ బెనిఫిట్సు అమలు చేయాలి.**

## డిమాండ్స్ పై వివరణ

**01-01-2017నుండి వేతన సవరణ** : నష్టలొస్తున్నాయనే సాకుతో బిఎస్ఎన్ఎల్ లో పని చేస్తున్న1,74,000 మంది నాన్-ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ ఉద్యోగులకు 1.1.2017 నుండి జరగాల్సిన వేతన సవరణ ను ప్రభుత్వము నిరాకరించింది. ఉద్యోగులు అధికారులు అందరూ సమ్మెలతో సహా అనేక పోరాటాలు చేసిన అనంతరం 24-02-2018న కమ్యూనికేషన్స్ సహాయ మంత్రి శ్రీ మనోజ్ సిన్హాగారు బిఎస్ఎన్ఎల్ లో వేతన సవరణ కి అనుకూలముగా డిఓటి (డిపార్ట్మెంట్ ఆఫ్ టెలికమ్యూనికేషన్స్) ఒక కేబినెట్ నోట్ తయారు చేసి కేబినెట్ ఆమోదం కోసం పంపిస్తుందని హామీ యిచ్చారు. కానీ ఈ హామీ యిచ్చి 9 నెలలయినా ఇంత వరకు ఈ పని చేయలేదు. బి.ఎస్.ఎన్.ఎల్ నష్టానికి అసలు కారణం, 2007 నుండి ఏడేళ్ళ పాటు మొబైల్ సర్వీసుల రంగంలో విస్తరించడానికి అవసరమయిన ఎక్విప్మెంట్స్ కొనడానికి ప్రభుత్వము అనేక అభ్యంతరాల పేరుతో అనుమతినివ్వకపోవటమే. శ్రీ రవిశంకర ప్రసాద్ గారు కమ్యూనికేషన్ మంత్రిగా వున్నప్పుడు 28-02-2015 CNBC-TV 18 కిచ్చిన ఇంటర్వ్యూ లో ***"2005-2006* వరకు బి.ఎస్.ఎన్.ఎల్ & ఎం.టి.ఎన్.ఎల్. రెండూ కూడా వేలాది కోట్ల లాభాల్లో వున్నాయి. తరువాత సంవత్సరాల్లో ఆ రెండింటికే క్లిష్ట పరిస్థితులెందుకు వచ్చాయి. ఒక విషయం మీకు బహిరంగంగా చెప్పాలనుకుంటున్న ఆ రెండు విస్తరించకుండా అడుగడుగునా అడ్డుకున్నారు"** అని అన్నారు. కాబట్టి నష్టాలకి కారణం గత యూపీఏ ప్రభుత్వ విధనాలే నని నేటి ఎన్డిఏ ప్రభుత్వము స్పష్టముగా ప్రకటించింది. మేనేజిమెంటు మరియు ఉద్యోగుల సంఘాలూ కలిసి చేసిన కృషి వలన ఈ పరిస్థితి నుండి కోలుకుని నిర్వహణ లాభాలు (ఆపరేటింగ్ ప్రాఫిట్స్) వచ్చే దశకు బిఎస్ ఎన్ఎల్ చేరుకున్నది. 2014-15 లో రు. 672 కోట్లు, 2015-16 లో రు. 3855 కోట్లు నిర్వహణ లాభం సాధించింది. 2016-17 లో కూడా నిర్వహణ లాభం సంపాదించింది. 2014-15 లో నికర నష్టం రు. 8235 కోట్లు కాగా 2015-16 లో రు.4859 కోట్ల కు తగ్గింది. 2017లో మొబైల్ రంగంలో ఎయిర్ టెల్ 9.13%, వోడాఫోన్ 3.83%, ఐడియా 3.14% పెరుగుదల రేటును సాధించగా బిఎస్ఎన్ఎల్ వీటన్నింటికన్నా ఎక్కువగా 11.50% పెరుగుదల రేటు సాధించింది. మిగతా ప్రైవేటు టెలికాం ఆపరేటర్లు 4G టెక్నాలజీ తో పనిచేస్తున్నా, బి.ఎస్.ఎన్.ఎల్ ఈ పెరుగుదల రేటును కేవలం 2G,3G టెక్నాలజీ తో సాధించింది. క్రమముగా కోలుకుంటున్న ఈ దశలో అడ్డదారిలో 4జి స్పెక్ట్రమ్ సాధించిన రిలయన్స్ జియో ప్రవేశించి తన విస్తరణకు వినాశకర ధరల (ఇతర టెలికం కంపెనీలను మార్కెట్లో పోటీలో లేకుండా చేయడం కోసం గిట్టుబాటు గాని స్థాయికి ధరలను తగ్గించడం) విధానాన్ని ప్రవేశ పెట్టింది. దీని వలన వలన బి.ఎస్.ఎన్.ఎల్ రెవెన్యూ దారుణంగా పడి పోయింది. ఎయిర్ టెల్ , వోడాఫోన్ ఐడియా లు కూడా భారీగా నష్టపోయాయి. కాబట్టి బి.ఎస్.ఎన్.ఎల్ కు నష్టాలు రావటానికి కారణం ప్రభుత్వ విధనాలే. కానీ ఈ నష్టాలను చూపించి అందుకు బాధ్యులు కానీ ఉద్యోగులను బలిపశువులుగా చేసి వేతన సవరణ ను నిరాకరించటం అన్యాయం.

ఇప్పటికే ప్రభుత్వం రిలయన్స్ జియో వినాశకర ధరల విధానాల వలన నష్టపోయిన ప్రైవేటు టెలికం ఆపరేటర్లకు ఉద్దీపన ప్యాకేజీలు అమలుచేసింది. మరో ఉద్దీపన పథకం అమలుచేయబోతున్నట్లు తెలుస్తున్నది. అదేసమయంలో ప్రభుత్వం బి.ఎస్.ఎన్.ఎల్ నష్టాలకు కారణం వుద్యోగులంటూ వేతన సవరణకు నిరాకరించడం అన్యాయం. ఈ చర్య ఆమోదయోగ్యంకాదు

బి.ఎస్.ఎన్.ఎల్ లో జిల్లా/రాష్ట్ర/అల్ ఇండియా స్థాయిలో మేనేజర్లుగా డిప్యుటేషన్లో వున్న ఐ.టి.ఎస్. అధికారులకు 7వ పే కమిషన్ సిఫార్సుల ప్రకారం వేతన సవరణ అమలు అయింది. కానీ అదే సంస్థలో పని చేస్తున్న నాన్-ఎగ్జిక్యూటివ్ మరియు ఎగ్జిక్యూటివ్ లకు వేతన సవరణ నిరాకరించబడింది. ఈ వివక్షతని తొలగించి బి.ఎస్.ఎన్.ఎల్ ఉద్యోగులకు 15% ఫిట్ మెంట్ తో 1.1.2017 నుండి వేతన సవరణ తక్షణమే అమలు చేయాలి.

**బి.ఎస్.ఎన్.ఎల్ కు 4G స్పెక్ట్రం కేటాయించాలి**: 4G స్పెక్ట్రం ఖరీదు రు.13885 కోట్లలో రు. 6652 కో ట్లను బిఎస్ ఎన్ ఎల్ లో ప్రభుత్వ ఈక్విటీగా చూపించాలని, మిగతాది వాయిదాలుగా చెల్లిస్తామని మేనేజిమెంటు సమర్పించిన ప్రతిపాదనను సానుకూలముగా పరిశీలిస్తున్నామని 24-02-2018 న జరిగిన సమావేశంలో కమ్యూనికేషన్ మంత్రి గారు హామీ యిచ్చారు. ఈ హామీ యిచ్చి తొమ్మిది నెలలు పూర్తయినా బి.ఎస్.ఎన్.ఎల్ కు4G స్పెక్ట్రం కేటాయించలేదు. ప్రైవేటు టెలికాం ఆపరేటర్లు వోడాఫోన్ ఐడియా, ఎయిర్టెల్, రిలయన్స్ జియో లు 4G టెక్నాలజీ తో పనిచేస్తున్నాయి. కానీ బి.ఎస్.ఎన్.ఎల్. కి 4 జి స్పెక్ట్రమ్ ఇవ్వకుండా 2జి, 3జి తో మాత్రమే వీటితో పోటీపడాల్సిన దుస్థితిని ప్రభుత్వము కల్పించింది. 4G స్పెక్ట్రం కేటాయింపులో ప్రభుత్వం వైపునుండి ఆలస్యం చేయడం దురదృష్టకరం. ప్రయివేటు కంపెనీలు 4 జి నుండి 5జి కి వెళ్ళేందుకు తగిన ప్రణాళికలు తయారు చేస్తున్న పరిస్థితిలో బి.ఎస్.ఎన్.ఎల్ కు 4G స్పెక్ట్రం వెంటనే కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాము.

**బి.ఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ రివిజన్** : డిపార్టుమెంటు ఆఫ్ టెలికం నుండి విలీనం అయిన ఉద్యోగులకు 01-01-2017 నుండి వేతన సవరణ కు అర్హత వుంది. బి.ఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు కేంద్ర ప్రభుత్వ వుద్యోగులకూ ఒకే పెన్షన్ రూల్స్ -- సిసిఎస్ పెన్షన్ రూల్స్- 1972 వర్తించుతాయి. బి ఎస్ ఎన్ ఎల్ రిటైరీస్ కు వారు డి ఓ టి మరియు బిఎస్ఎన్ఎల్ లో చేసిన మొత్తం సర్వీసును లెక్కించి ప్రభుత్వమే తన బడ్జెట్ నుండి పెన్షన్ చెల్లిస్తున్నది. 24-02-2018 న జరిగిన సమావేశంలో గౌరవ కమ్యూనికేషన్ మంత్రి గారు బి.ఎస్.ఎన్.ఎల్ రిటైర్డ్ ఉద్యోగులకు పెన్షన్ రివిజన్01-01-2017 నుండి అమలు చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు . పెన్షన్ చెల్లించేది ప్రభుత్వమే కాబట్టి పెన్షన్ రివిజన్ కు బిఎస్ ఎన్ఎల్ లాభ నష్టాలతో సంబంధం లేదు. కాబట్టి తక్షణమే పెన్షనర్లకు పెన్షన్ రివిజన్ జరపాలని డిమాండ్ చేస్తున్నాము.

**మూల వేతనం పైన మాత్రమే పెన్షన్ కంట్రిబ్యూషన్ లెక్కించాలి**: డిపార్టమెంట్ ఆఫ్ టెలికాం, పెన్షన్ కంట్రిబ్యూషన్ పేరుతో పే స్కేలు మ్యాగ్జిమమ్ పై బిఎస్ఎన్ఎల్ నుండి పెన్షన్ కంట్రిబ్యూషన్ ఎక్కువ వసూలు చేస్తుంది. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, బి.ఎస్.ఎన్.ఎల్ లో పనిచేస్తున్న డిఓటి అధికారులకు పెన్షన్ కంట్రిబ్యూషన్ ను బేసిక్ పే పి మాత్రమే లెక్కించి వసూలు చేస్తున్నారు. ఈ రూల్ ప్రకారమే బేసిక్ పే పై పెన్షన్ కంట్రిబ్యూషన్ చెల్లింపుకు బిఎస్ఎన్ఎల్ ను అనుమతించాలని 24-02-2018న జరిగిన సమావేశంలో అదే మంత్రిగారు టెలికం సెక్రెటరీ ని ఆదేశించారు.దీనిని అమలు చేయాలని, 2007 నుండి ఈ రూల్ ప్రకారం చెల్లించాల్సిన దానికన్న అదనముగా వసూలు చేసిన మొత్తాన్ని బిఎస్ఎన్ఎల్ కు వాపసు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**రెండో వేతన సవరణ సమయములో వదిలివేయబడిన సమస్యలను పరిష్కరించాలి** : రెండో వేతన కమిటీ సిఫార్సుల పై ప్రభుత్వము డి పి ఈ (డిపార్ట్మెంట్ ఆఫ్ పబ్లిక్ సెక్టార్ ఎంటర్ ప్రైజెస్ ఇచ్చిన ఆర్డర్ ప్రకారం ప్రభుత్వ రంగ సంస్థలలో రిక్రూట్ అయిన వారికి 30% సూపర్ యాన్యుఎషన్ బెనిఫిట్సును మేనేజిమెంటు కంట్రిబ్యూట్ చేయాలి. కానీ ఈ రూల్ ను బి ఎస్ ఎన్ ఎల్ మేనేజిమెంటు బి ఎస్ ఎన్ ఎల్ లో రిక్రూట్ అయిన వారికి పూర్తిగా అమ్లు చేయలేదు. పాక్షికముగానే అమ్లు చేస్తున్నది. దీనిని పూర్తిగా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

**బిఎస్ఎన్ఎల్ ను కాపాడేందుకు, న్యాయమయిన డిమాండ్స్ సాధించేందుకు మేము 3.12.2018 నుండి చేయబోతున్న నిరవధిక సమ్మెకి మద్దతునివ్వాల్సిందిగా అన్ని రంగాల కార్మికుల,ఉద్యోగుల సంఘాలకు మరియు కేంద్ర కార్మిక సంఘాలకు విజ్ఞప్తి చేస్తున్నాము.**